విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 5, ఆగస్టు 2024

త్వరితగతిన మోటారు మరమ్మతులు పూర్తి చేస్తాం

- అనంతపురానికి తాగునీటి సమస్య లేకుండా చేస్తాం
- మేయర్ మహమ్మద్ వసీం
- పీఏబీఆర్ డ్యామ్ పరిశీలించిన మేయర్, డిప్యూటీ మేయర్లు

విశాలాంధ్ర, అనంతపురం అర్బన్: మోటార్లు మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేసి నగర ప్రజలకు తాగునీరు అందిస్తామని మేయర్ మహమ్మద్ వసీం తెలియజేశారు. ఆదివారం సాయంత్రం అనంతపురం నగరానికి తాగునీరు నిల్వచేసే పీఏబీఆర్ డ్యాంను మేయర్ తోపాటు డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్యతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ శనివారం ఒక మోటారు పనిచేయలేదని ఆ మోటారును మరమ్మతులు చేస్తుండగా ఇంకొక మోటారు రిపేరీకి వచ్చింది అన్నారు. మోటార్లు ఏర్పాటు చేసినటువంటి పంపుతోపాటు, చిన్నచిన్న స్పేర్ పార్ట్స్ పోవడంతో తాగునీటికి అంతరాయము ఏర్పడింది అన్నారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం కూడా నగరపాలక ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్ అధికారులు, ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు మేయర్ సూచించారు. సోమవారం ఉదయాని కంతా మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. సోమవారం కొన్ని ప్రాంతాలకు తాగునీరు అందే అవకాశం ఉందన్నారు. తాగునీటి అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. డ్యామ్‌లోకి తుంగభద్ర నుంచి కొత్తనీరు చేరుతోందని కొంత రంగు మారే అవకాశం ఉందని వేడి చేసి చల్లార్చిన అనంతరం తాగాలని సూచించారు. కార్యక్రమంలో ఈఈ సూర్యనారాయణ, డీఈ చంద్రశేఖర్, ఏఈ బాబావలి, తాగునీటి విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ వద్ద మహాధర్నా

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కొనసాగించాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: ప్రభుత్వ వసతి గృహాల లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఆగస్టు 6న కలెక్టరేట్ వద్ద మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణయ్య, కుల్లాయిస్వామి పేర్కొన్నారు. ఆదివారంఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా జూలై 20 నుంచి 30వ వరకు హాస్టల్లో విద్యార్థుల సమస్యలను అధ్యయనం , సందర్భన ఆగస్టు ఒకటో తేదీ నుంచి మూడో తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా మూడు రోజులపాటు జీపు జాత కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు పెండింగ్లో ఉన్న కాస్మటిక్ చార్జీలు మిస్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలని , శతాబ్దాల కాలం నుంచి ఉంటున్న ప్రభుత్వ హాస్టల్లో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నాయి తక్షణమే వాటికి సొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రాణాలు కాపాడాలన్నారు. హాస్టల్లో మరమ్మత్తుల కోసం నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని పేర్కొన్నారు హాస్టల్ విద్యార్థులకు అద్దె భవనాల్లో కాకోకుండా రాష్ట్ర ప్రభుత్వం సొంతభవనాలు నిర్మించేందుకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్స్ ఖాళీగా ఉన్న వార్డెన్ కుక్ అటెండర్ కామాటి పోస్టులు భర్తీ చేయాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కొనసాగించి విద్యార్థుల అడ్మిషన్లు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఉన్నత చదువులకు దూరం చేసే విధంగా ఉన్న జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలు పాఠశాల జూనియర్ డిగ్రీ విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న బోధన బోధ నేతర పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్ జూనియర్ కళాశాల కేజీబీవీ మోడల్ స్కూల్ విద్యార్థుల సమస్యలు గుర్తించామని ఆ సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు ఆరవ తేదీన కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మహా ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నామని. ఈ ధర్నా కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు ,జిల్లా ఉపాధ్యక్షులు నరసింహయాదవ్ ,నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంజునాథ్, ఉమామహేష్ ,నగర నాయకులు సమీర్ ,హర్ష ,ఆనంద్ ,పవన్ ,నాని పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కరువాయె..

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: సుదీర్ఘ కాలంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతులకు ఆగస్టు మాసం వచ్చిన.. వేచి ఉండే పరిస్థితి నెలకొనడం ఉన్నత స్థాయి అధికారుల నిర్లక్ష్యపు వైఖరికి నిదర్శనంగా నిలిచిందని జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, కార్యదర్శి రామాంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం ఎస్టీయూ కార్యాలయంలో నగర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా కలచి వేస్తున్నదన్నారు. ఐఆర్, పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి వేగవంతంగా పరిష్కార దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. శాశ్విత పోస్టులను సర్దుబాటు, తెలుగు హిందీ సబ్జెక్టులో పదోన్నతులకు అవకాశం కల్పించాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు జీపీఎస్ అకౌంటెంట్లు జారీ చేయడంలో నిలువరించాలన్నారు. గతంలో నగరపాలక సంస్థ ప్రావిడెంట్ ఫండ్‌లో ఉన్న ఉపాధ్యాయుల మొత్తాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. 2009 ఏప్రిల్ నుండి ఖజానా శాఖలో సిపిఎస్లో జమ కాపాడిన ఉపాధ్యాయుల ఎంత మొత్తం జమైందో ధ్రువీకరించి వాస్తవాలను వెల్లడించాలన్నారు. జీవో 84ను వెంటనే తొలగించి.. ప్రాథమిక పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేసి.. గ్రామీణ పాఠశాలబలోపేతానికి కృషి చేయాలన్నారు. పాఠశాలల గ్రాంటు, ఉపాధ్యాయుల గ్రాండ్లను జమ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మురళీకృష్ణ, విరుపాక్షగౌడు, వేణుగోపాల్, కృష్ణమూర్తి నాయుడు నగరనాయకుడు సురేష్‌కుమార్, ప్రభాకర్, గంగాధర్ పాల్గొన్నారు.

చిన్ననాటి స్నేహితురాలిని కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత..

విశాలాంధ్ర,,రాప్తాడు: ఎంత ఎత్తుకు ఎదిగినా.. ఏ స్థాయిలో ఉన్నా స్నేహితులని మర్చిపోకూడదంటారు. కానీ కొందరి అలాంటి అనుబంధాలను గుర్తుపెట్టుకుంటారు. రాజకీయాల్లో ఎన్నో ఉన్నత శిఖరాలను చూసిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తన చిన్ననాటి స్నేహితురాలిని కలిసి.. తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వెంకటాపురం గ్రామానికి చెందిన పరిటాల రవి చిన్న సోదరి శైలజ, కురుబ సుగుణమ్మ, పరిటాల సునీత చిన్ననాటి నుంచి స్నేహితులు. ఎన్నో సంవత్సరాలు వారంతా కలిసే ఉన్నారు. వివాహాల అనంతపురం శైలజ హైదరాబాద్‌లో స్థిరపడగా సునీత, సుగుణమ్మ వెంకటాపురంలో ఉన్నారు. పరిటాల సునీత రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి కూడా వారి అనుబంధాన్ని కొనసాగించారు. గ్రామంలో వీరి ముగ్గురిని చూస్తే అక్కాచెల్లెళ్లు అనేంత ఆప్యాయంగా ఉండేవారు. ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా తన స్నేహితు రాలు సుగుణమ్మను గుర్తుచేసుకొని ఆమెను కలిసి ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టి తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర ,యాడికి : మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హై స్కూల్ లో శ్రీ విశాలాక్షి ఖాదీ సిల్క్స్ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో కిమ్స్ సవేరా ఆస్పత్రి అనంతపురం వారిచే ఆదివారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని విశాలాక్షి ఖాదీ సంస్థ నిర్వహకులు గుండా నారాయణ స్వామి తెలిపారు. ఈ వైద్య శిబిరానికి దాదాపు 133 మందికి బిపి , షుగర్ ఈసీజీ, 2 డి ఎకో తదితర పరీక్షలను నిర్వహించి వైద్య సిబ్బంది సూచనలు చేశారు. వీరిలో గుండె జబ్బులతో బాధపడుతున్న ఏడుగురిని ఆసుపత్రి వాహనంలో అనంతపురం సవేరా ఆసుపత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్య చికిత్సలు చేయిస్తామని తెలిపారు. కిమ్స్ సవేరా వైద్యులు రామ్ కుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పదిలో ప్రతిభకు పురస్కారాలు

విశాలాంధ్ర, గుత్తి : గుత్తి పట్టణంలో స్పందన ఫంక్షన్ హాల్ లో ఆదివారం శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతిలో 500 మార్కులు సాధించిన 130 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, అవార్డులు ప్రదానంచేశారు. అనంతరం పదవ తరగతిలో ప్రథమ స్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు తెదేపా గుత్తి మండల ఇంచార్జి గుమ్మనూరు నారాయణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం దక్షిణ భారతదేశ నాయకులు దాసరి రాము ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణ బలిజ సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షుడు రమణ శ్రీకరం గోవిందరాజులు కార్యదర్శి మంజు జిల్లా నాయకులు శ్రీకరం వెంకటేష్ పాల్గొన్నారు

సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం....

విశాలాంధ్ర-డి.హిరేహాల్: ఓబులాపురం గ్రామంలో నూతనంగా ఎన్నికైన స్టోర్ డీలర్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఆదివారం రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారు. నూతనంగా ఎన్నికైన రేషన్ స్టోర్ డీలర్లు కేక్ కట్ చేసి రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులకు, టీడీపీ మండల కేంద్రంలో హనుమంత రెడ్డికి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగలి రాజు, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ రెడ్డి కి, మురిడి ఎంపిటిసి గంగాధరకి, సోమలాపురం ఎంపీటీసీ మొండి మల్లికార్జునకి, మా కాశి వెంకటేష్, దొడగట్ట రామాంజనేయులు, కనిగిరి వన్నూరు స్వామి తదితరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

రోగాల బారినపడే ఆహారాన్ని తీసుకోకండి

విశాలాంధ్ర, అనంతపురం : రోగాల బారిన పడి చికిత్స చేసుకునే కంటే వాటి బారిన పడకుండా మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని విశ్రాంత ప్రభుత్వ ఆయుర్వేద వైద్యుడు వి.నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక శివకృప లో ఆరోగ్య భారతి 25వ వార్షికోత్సవ సందర్భంగా ఆరోగ్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆరోగ్య భారతి జిల్లా కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా క్షేత్ర సంఘటన కార్యదర్శి కుమారస్వామి, జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ వి.నాగేశ్వరరావు, డాక్టర్ మనోరంజన్‌రెడ్డి, గైనకాలజిస్ట్ శివ జ్యోతి, బాలాజీ సింగ్, రమేష్, ఝాన్సీ, మంజులవాణి పాల్గొన్నారు. డాక్టర్ వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఏ ప్రాంతం పంటలను ఆ ప్రాంతం వారు ఆహారంగా తీసుకోవడం ఆరోగ్యకరమన్నారు. రీసైక్లింగ్ ఆయిల్‌తో చేసిన ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి హానికరమన్నారు. గైనకాలజిస్ట్ శివజ్యోతి మాట్లాడుతూ మహిళలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచిం చారు. డాక్టర్ మనోరంజన్ రెడ్డి ఎవరైనా వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు వారిని ఏ విధంగా కాపాడాలో సిసిఆర్ విధానం ద్వారా డెమో నిర్వహిస్తూ వివరంగా అవగాహన కల్పించారు. రాజాసింగ్ ఔషధ మొక్కలు వలన ప్రయోజనాల గురించి తెలియజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ... 90 శాతం జబ్బులు ఒత్తిడి వల్ల వస్తున్నాయన్నారు

కార్పొరేట్ సంపదను పునఃపంపిణీ చేయాలి

- సెప్టెంబర్ 1,2,3 తేదీల్లో విశాఖలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలను జయప్రదం చేయండి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

విశాలాంధ్ర, అనంతపురం : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1,2,3 తేదీలల్లో విశాఖ లో జరుగు ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయాలని ఆదివారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ... దేశంలోని ప్రజల సంపద కొంత మంది కార్పొరేట్ల చేతుల్లో ఉందని కష్టజీవులు సంపదను సృష్టిస్తే కార్పొరేట్ శక్తులు లక్షల కోట్లు కూడబెట్టుకుంటున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వేల కోట్ల రుపాయలు కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీ చేసిందన్నారు. దేశంలో ఒక బడా కోటీశ్వరుడు తన కొడుకు పెళ్ళికి రూ.5000 కోట్లు ఖర్చు చేసింది ప్రజల సొమ్మని అన్నారు. దేశంలో ఇంతకు ముందు తెచ్చిన ల్యాండ్ సీలింగ్ చట్టం మాదిరిగా సంపదకు సీలింగ్ విధించాలన్నారు. కార్పొరేట్ల సంపదను కష్టజీవులు, ప్రజల అభ్యున్నతికి ఖర్చు పెట్టాలన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని ఇంతకుముందు మాతో పాటు కలిసి పోరాటం చేసిన టిడిపి, జనసేన పార్టీలు ఇప్పుడు బిజెపితో కలిసి ఎన్డీఏ కూటమి అధికారంలో ఉన్నారు. ఇప్పుడైనా ఎన్డిఎ ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేసి గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చిన కేంద్రం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలన్నారు. స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. అసంఘటిత రంగ కార్మికులు ఆటో, హమాలీ, భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై జాతీయ సమ్మేళనాల్లో చర్చించి భవిష్యత్ కార్యచరణ నిర్ణయిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున,కార్యనిర్వాహక అధ్యక్షులు కృష్ణుడు,జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు,మురుసు శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శులు ఉప్పు శ్రీనివాసులు, చిరంజీవి, రాజు, జిల్లా సమితి సభ్యులు వెంకటేష్ పాల్గొన్నారు

విద్యతో రాణిస్తేనే ఉన్నత పదవులు : జెడ్పీ చైర్మన్

పుస్తకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

విశాలాంధ్ర, అనంతపురం అర్బన్ : విద్యాలో రాణిస్తే ఉన్నత పదవులు చేపట్టడానికి దోహదపడుతుందని జడ్పీ చైర్మన్ బోయ గిరజమ్మ పేర్కొన్నారు. ఆది వారం నగరంలోని రుద్రంపేట సమీపంలో ఉన్న వాల్మీకి కళ్యాణ మండపంలో వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆర్‌సీ అక్కులప్ప ఆధ్వర్యంలో డీఎస్సీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు 250 మంది విద్యార్థినీ, విద్యార్థులు డీఎస్సీ గ్రాండ్ టెస్ట్ కు హాజరుకాగా ప్రతిభ చాటిన 150 మంది అభ్యర్థులకు డీఎస్సీ మెటీరియల్ పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ఆధునిక పోటీ ప్రపంచంలో దీటుగా రాణించాలంటే చదువుకొని ఉద్యోగం సంపాదిం చడం ద్వారా తన కుటుంబాన్ని సమాజాన్ని ముందుకు నడిపిం చడంలో విద్య ఎంతో ఉపయోగపడు తుందన్నారు. చదువుకున్న వ్యక్తులకు సమాజంలో మంచి గౌరవ మర్యాదలు లభిస్తాయన్నారు. ఉద్యోగులకు సమాజంలో మంచి విలువ ఉంటుందన్నారు. సమాజంలో సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వాల్మీకుల అభ్యున్నతి కోసం తనవంతుగా నిర్వాహకులు చేయూత నందించడం అభినందనీయమన్నారు. వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్‌సీ అక్కులప్ప మాట్లాడుతూ వాల్మీకి, బోయ విద్యార్థులు తమ ప్రతిభతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు కార్యక్రమంలో రిటైర్డ్ సీఈవో బోయ ఈశ్వర్, ఎంవిఐ వంప్రసాద్, అమరావతి హాస్పిటల్ ఎండి అంకె ముత్యాలన్న, తిమ్మయ్య, వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చైతన్యకుమార్, కోశాధికారి పవన్ కుమార్, భాగ్యరాజు ఈశ్వర్, శ్రీనివాసులు, రామాంజనేయులు, శంకర్, దాదులూరయ్య, మంజునాథ్ పాల్గొన్నారు.

తాగునీటి కొరత తీర్చిన ఎమ్మెల్యే బండారు శ్రావణి

- ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా
- ఆనందం వ్యక్తం చేసిన బండమీదిపల్లి వాసులు

విశాలాంధ్ర, శింగనమల : మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామంలో త్రాగునీటి కొరత అధికంగా ఉన్నందున ఒకటవ తారీకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో గ్రామస్తులంతా నీటి సమస్య ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు, ఎమ్మెల్యే బండారు శ్రావణి స్పందించి అధికారులతో సమస్యను తెలుసుకొని పైపులను మరమ్మతులు చేసేంత వరకు నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని అధికారు లకు సూచించారు. అధికారులు బండమీద పల్లి గ్రామంలోకి నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేశారు, గ్రామస్తులు ఎమ్మెల్యే బం డారు శ్రావణికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాయల రమణ యాదవ్,చెన్నయ్య, ప్రతాప్, కాయల జయరాముడు, వెంకటరాముడు, చంద్రారాయుడు, రామన్న, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

జెసి ప్రభాకర్ రెడ్డి మాట -లియో క్లబ్ టీడీపీ నాయకుల ఆచరణ బాట

విశాలాంధ్ర, యాడికి : మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి యువతను ఉత్తేజపరచాలనే ఉద్దేశంతో "మన ఊరు -మన భాధ్యత" అనే అంశంపై ఆయన చేసిన సూచనలను అనుసరిస్తూ లియో క్లబ్ ఆఫ్ యాడికి యువత, యాడికి పట్టణ టీడీపీ నాయకులు కూడా తమ వంతు బాధ్యతగా ఆరోగ్య కేంద్రం ఆవరణంలో ఆదివారం శ్రమదానం చేసి కంప చెట్లను,పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాల పరిశుభ్రతకు పాటుపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యులు పరమేష్ కూడా శ్రమదానంలో పాల్గొన్నారు. కంప చెట్లు కిటికీల గుండా గదుల్లోకి వచ్చేవని చాలా ఇబ్బందులకు గురయ్యే వారమని, రాత్రిపూట పాముల బెడద ఉండేదని ఇపుడు ఆ ఇబ్బందులు ఏమి ఉండవని, శ్రమదానం చేసిన వారందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లియో క్లబ్ సభ్యులు విశ్వం, రఘు, కిట్టు,తిరుమలేశు, రాజబాబు, హరి,శివ,నరేష్, కార్తీక్, యోగి, చందు, టీడీపీ నాయకులు తిరంపురం నీలకంఠ, గండికోట లక్ష్మణ్,చంద్ర,శుభాన్, గుండా నారాయణ స్వామి మాయకుంట్ల గౌడ్ పాల్గొన్నారు

అనంత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ మంత్రి సాకే శైలజానాథ్

విశాలాంధ్ర, అనంతపురం అర్బన్ : దేశవ్యాప్తంగా అనంత ఖ్యాతిని పేరు తెచ్చిన రైతు నేడు దయనీయ స్థితి లో ఉన్నాడని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ డిమాండ్ చేశారు. అనంతపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్ష భావ పరిస్థితులు వల్ల ఇప్పటివరకు వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. జిల్లా ప్రధాన పంట వేరుశనగ పంట అయితే జిల్లా వ్యాప్తంగా కేవలం 10వేల ఎకరాల్లో మాత్రమే వేసినట్టు కనబడుతోందన్నారు. అది కూడా వర్షం లేక భూమిలో ఉన్న మొలకెత్తి పరిస్థితి నెలకొందన్నారు. గత సంవత్సరం కంటే ఈ సారి చాలా వర్షం లేక దుర్భరకర పరిస్థితి నెలకొందన్నారు. పై భాగాల్లో విపరీతమైన వర్షాల కారణంగా హంద్రీనీవా అడ్డంకులను దాటుకొని రాయలసీమకు నీరు ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని, మీనమేషాలు లెక్క పెట్టకుండా అన్ని చెరువులని నీటితో నింపి రైతాంగాన్ని కాపాడాలని అధికారులను, ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఒక రైతుగా నాకు బాధ తెలుసని పొలమున్న పంట పెట్టి పండించుకోలేని పరిస్థితి గత నాలుగు ,ఐదు సంవత్సరాలుగా ఒక్క వరి గింజ పండించలేని పరిస్థితి ఉందన్నారు. ఆగిపోయిన పనులను మొదలు పెడితే నీళ్లు వస్తాయని అధికారులు ప్రజా ప్రతినిధులు కూర్చొని రైతు కోసం ఆలోచించాల్సిన సమయం వచ్చిందన్నారు. గత రెండు సంవత్సరాలుగా రైతుకు పంట నష్టపరిహారం, సబ్సిడీ పరికరాలు గాని అందివ్వలేదన్నారు. కరువు లో ఉన్న అనంత జిల్లా మొత్తంగా చిన్న సన్న కారు రైతులకు డ్రిప్ స్ప్రింక్లర్ పరికరాలు నూటికి నూరు శాతం ఉచితంగా ఇవ్వాలన్నారు. గతంలో ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు రైతు పంట పెట్టుబడికి 25వేలు ఇవ్వాలని పలుమార్లు డిమాండ్ చేసిన సంఘటన ఆయన గుర్తు చేశారు. అనంతపురం జిల్లాలో వర్షావ పరిస్థితులు తీవ్రంగా నిలకోవడం పర్యావరణ విపత్తుగా గుర్తించాలని ఇంచార్జ్ జిల్లా మంత్రిని ఆయన కోరారు. నీటి సమస్యపై మాట్లాడడానికి అన్ని ప్రజాసంకాలు అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.. ఈ కార్యక్రమంలో. జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కాపు గాజుల వాసు. ఓబీసీ మాజీ అధ్యక్షులు రామచరణం యాదవ్ ఆంజనేయులు. టౌన్ మైనారిటీ అధ్యక్షులు శర్మాన్ వలి ఇంద్రావతి ఓబులేష్. ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు మురళీ.తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శింగనమల తసీల్దారుగా బ్రహ్మయ్య..

విశాలాంధ్ర, శింగనమల.. శింగనమల మండల తాసిల్దారుగా బ్రహ్మయ్యను నియమించినట్లు కలెక్టర్ నుంచి ఉత్తర్వులు వెలు వడ్డాయి ఎన్నికల ముందు రాయదుర్గం నియోజక వర్గ పరిధిలోని గుమ్మగట్ట మండల తాసిల్దార్‌గా ఆయన విధులు నిర్వహించారు. ప్రస్తుతం జరిగిన తాసిల్దార్ల బదిలీలలో భాగంగా ఇక్కడకు వచ్చారు.

CHANGE OF NAME

M.HEPZIBAH w/o M. KRISHNAIAH (In my Name Mentioned in Exide Life Insurance policy Number: 04410798) H.no.2/336, Sunkulamma palem, Tadipatri (Mandal) Anantapuram (District) A.P.(State)

Now Change My Name As PIDATHALA HEPZIBAH w/o M. KRISHNAIAH In My Aadhar Card number: 75266228 3665 And Savings A/c HDFC Bank Ltd Tadipatri Branch A/c number: 501004563990494 Also.

వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వం స్పందించాలి

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి

విశాలాంధ్ర, ఉరవకొండ.. అనంతపురం జిల్లాలో నెలకొన్న వర్షాభావం వల్ల వ్యవసాయ పరిస్థితులు దారుణంగా నెలకొన్నాయని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ దాదాపు ముగుస్తున్నప్పటికీ జిల్లాలో వర్షాలు రాకపోవడం వల్ల జిల్లా వ్యాప్తంగా వేరుశనగ తో పాటు ఇతర పంటలు 35 శాతం కూడా సాగు కాలేదని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో వర్షాలు రావడం వల్ల తుంగభద్ర,శ్రీశైలం డ్యాములకు నీరు వచ్చాయని తెలిపారు. హంద్రీనీవాకు నీటిని విడుదల చేసే సమయంలో కాంట్రాక్టర్లు పనిచేయడం వల్ల నీటి విడుదల్లో ఆలస్యం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో వర్షాలు కురిస్తే ఎలాంటి పంటలను రైతులు సాగు చేసుకోవాలో వాటికి సంబంధించిన విత్తనాలను సేకరించడంలో కూడా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు చేసుకోవడంలో విఫలమైందన్నారు. జిల్లాలో 35% పంటలు సాగుచేసిన రైతులకు ప్రభుత్వం పంటలు బీమాకు సంబంధించిన ప్రీమియం కూడా చెల్లించలేదన్నారు. ఇంతవరకు ఈ క్రాప్ కూడా నమోదు చేయకపోవడం శోచనీయమన్నారు రైతుల పెట్టుబడుల కోసం రూ.20వేలు అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇంతవరకు రైతులకు న్యాయం చేయలేకపోయాదని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో క్రమం తప్పకుండా 35 వేల కోట్ల రూపాయల రైతులకు పెట్టుబడి సాయం అందించారని పేర్కొన్నారు. గత రబీ సీజన్లో పంట నష్టపోయిన రైతులకు అందించాల్సిన పరిహారం ఇంతవరకు అందించలేదన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తున్నదని ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలంటే భయమేస్తోందని ప్రజలందరూ కూడా రాష్ట్ర పరిస్థితులను అర్థం చేసుకోవాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించడం దారుణమన్నారు.

15 మంది జూదరులు అరెస్టు,,

రూ.17.10 లక్షల నగదు జప్తు

విశాలాంధ్ర-పెనుకొండ : మండల పరిధిలోని శెట్టిపల్లి శివారులో పుట్టపర్తి ప్రధాన రహదారి పక్కన జూద స్థావరంపై పెనుకొండ పోలీసులు దాడి చేశారు. డీఎస్పీ బాబి జాన్ సయ్యద్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మండలంలోని శెట్టిపల్లి శివారులో 15 మంది జూదర్లను అరెస్ట్ చేశారు, కర్నాటకలోని బెంగళూరు, కడప, కర్నూల్, ప్రాంతాలకు చెందిన నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.17.10 లక్షల నగుదు, 5 కార్లు, 15 సెల్ ఫోన్లు జప్తు చేశారు. పుట్టపర్తికి చెందిన జూద కేంద్రం నిర్వాహకుడు రవి పరారీలో ఉన్నాడనీ, నిర్వాహకుడు జూదరులకు సమాచారం ఇచ్చి పుట్టపర్తి చుట్ట పక్కాల ప్రాంతాలలో ఒక్కొక్కసారి ఒక్కొక్క ప్రదేశంలో జూదం ఆడించేవాడనీ నిర్వాహకుడితో పాటు పరారీలో ఉన్న మరికొందరు నిందితుల వివరాల కోసం పోలీసులు గాలిస్తున్నారనీ, అందరినీ పట్టుకొని కేసు నమోదు చేస్తామని డీఎస్పీ పేర్కొన్నారు. దాడుల్లో పాల్గొన్న పోలీసులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ యుగంధర్, ఎస్ఐలు రాజేష్, రంగడు, పోలీస్ సిబ్బంది ఆదినారాయణ, దాదా పీరా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పెనుగొండలో పాతరోడ్డును కొనసాగించాలి

- ప్రజలను ప్రమాదం నుండి కాపాడాలి
- వ్య.కా.సం ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్‌లో రాస్తారోకో

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణంలో కోనాపురం, మంగాపురం, కొండాపురం గ్రామాలతో పాటు డిగ్రీ కాలేజ్ కు వెళ్లే విద్యార్థులు సౌకర్యార్థం పాత రోడ్డును కొనసాగిస్తూ ప్రమాదా లను అరికట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్‌లో రాస్తారోకో నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ గత 100 సంవత్సరాల నుండి రెవిన్యూ రికార్డుల్లో గ్రామపంచాయతీ రోడ్డుగా నమోదయింది. గ్రామ పంచాయతీ నిధులు లక్షలాది రూపాయలు వెచ్చించి తారు రోడ్డుగా అభివృద్ధి చేశారు. ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ వారు నగర పంచాయతీకి సర్వహక్కులు ఉన్నాయని చెబుతూ ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా పాత రోడ్డును మార్పు చేస్తూ కొత్త రోడ్డుకు అనధికార అనుమతులు ఇచ్చిపై గ్రామాల ప్రజలను రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారని విమర్శించారు. ఇప్పటికే బ్రిలియన్స్ స్కూల్ కరస్పాండెంట్ తిమ్మారెడ్డి ప్రమాదం గురై చనిపోయారని, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రతిపక్ష పార్టీల నాయకులకు లాభాలు తెచ్చిపెట్టేందుకు లక్షలాది రూపాయలు ముట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ పెద్దలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుమతులు రోడ్డు మార్పుకు పుష్కలంగా సహాయం ఉన్నట్లు వినికిడి ఉంది. గతంలో కూడా వ్యకాసం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాత రోడ్డునే కొనసాగించాలని గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శంకర్ నారాయణకి విజ్ఞప్తి చేయగా కొంతవరకు నిలుపుదల చేశారు. మండల సర్వేయర్ వారు పాత రోడ్డును గుర్తించే కొత్త రోడ్డు వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని స్కెచ్ ద్వారా తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసి నిరసన తెలిపినా విజ్ఞప్తులను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. మున్సిపల్ కమిషనర్ వారు తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రోడ్డును మార్చడానికి ఉన్న శ్రద్ధ ఏంటో అర్థం కావడం లేదన్నారు. వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ అధికారులు స్పందించి ప్రజలను ప్రమాదాల నుండి కాపాడి రక్షణ కల్పించాలని లేనిపక్షంలో రేపు డివిజన్ కేంద్రంలో జరిగే ప్రజా వేదికను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు, నారాయణ, స్థానిక సీపీఎం పార్టీ సభ్యులు ఉత్తప్ప, తిప్పన్న, కిష్టప్ప, కాలనీలో ఉన్న చుట్టుపక్కల ప్రజలు పాల్గొన్నారు.

ఆ ఇద్దరు తీరు దుర్మార్గం...

ధర్మవరం డీఎస్పీ ఇంచార్జి వినయ్‌కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా గల జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజల సొమ్మును దండుకోవడం దుర్మార్గమని ధర్మవరం డిఎస్పీ ఇంచార్జి సాకే వినయ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తర్వాత ప్రతిపక్ష నేతగా జగన్మోహన్‌రెడ్డి, 2019-2024 మధ్యలో చంద్రబాబు నాయుడు అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజల సొమ్మును జీతాల రూపంలో దండుకోవడం మరింత దారుణమని తెలిపారు. వైసీపీ నుంచి గెలిచిన 23 మంది ఎమ్మెల్యేలను ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు కొంతమందికి మంత్రి పదవులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. దాదాపు రెండు సంవత్సరాల ముందే శాసనసభకు దుమ్మోకొట్టి ఈ పదవులను ఎంజాయ్ చేస్తూ ప్రజల సొమ్మును జీతాల రూపంలో దండుకోవడం జరిగిందని ఎద్దేవా చేశారు. మరి ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి 11 మందితో శాసనసభకు వెళ్లలేక నాకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే శాసనసభకు వస్తాను లేకపోతే రాను అనే విధంగా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయకుండా ప్రజల సొమ్మును జీతాల రూపంలో తట్టుకునే ప్రయత్నం జరుగుతున్నదని తెలిపారు. కాబట్టి వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఇద్దరు కుల పార్టీల నేతలు రాష్ట్రానికి పూర్తిగా అభివృద్ధి నిరోధకులుగా ఉండడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న పాపమని తెలిపారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు రామాంజనేయులు, మారుతి, సాకే విజయ్‌కుమార్, జయసింహ, అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.

కరాటేను నిత్య సాధనగా అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: కరాటేను ప్రతి ఒక్కరూ నిత్య సాధనంగా అలవర్చుకోవాలని హెడ్మాస్టర్ రాం ప్రసాద్ బీ రేస్వామి తెలిపారు. ఆదివారం పట్టణంలోని సంజయ్ నగర్‌లో గల బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాలలో కరాటే విద్యలో భాగంగా బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇంతవరకు కరాటే శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్‌ను నిర్వహించారు. ఈ బెల్ట్ గ్రేడింగ్‌లో సాధించిన విద్యార్థులలో ఎల్లో బెల్ట్‌లో 4, ఆరెంజ్ బెల్ట్ లో 2, గ్రీన్ బెల్ట్‌లో ఐదుగురు, బ్లూ బెల్ట్‌లో 01, బ్రౌన్ బెల్ట్ లో 02, బ్లాక్ బెల్ట్ లో 5మంది సాధించారు.. వీరందరికీ ముఖ్య అతిథుల చేతుల మీదుగా బెల్టును పంపిణీ చేయడం జరిగింది. అనంతరం హెచ్ఎం రాంప్రసాద్ మాట్లాడుతూ కరాటే మాస్టర్ గట్టు నాగరాజు మాట్లాడుతూ కరాటే విద్య చక్కటి ఆరోగ్యంతో పాటు, మన ప్రాణ రక్షణకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలకు కరాటే విద్య నేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, నాగరాజు, రంగనాయకులు, బి.వి.ఆర్ చలపతి పాల్గొన్నారు.

జ్యువెలర్స్ వ్యాపారుల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-ధర్మవరం: జూలర్స్ వ్యాపారస్తుల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని, ఐక్యమత్యంతో సమస్యలను పరిష్కరించుకుంటామని నూతన జ్యువెలర్స్ కమిటీ అధ్యక్షులు ఖలీల్ రెహమాన్, ఉపాధ్యక్షులు కేహెచ్ ప్రకాష్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పీఆర్టీ వీధిలో గల షాదీ మహల్లో నూతన స్వర్ణకారుల కమిటీ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు జూలర్స్ పాల్గొని పట్టణంలోని స్వర్ణకారుల సమస్యల పై చర్చించారు. అనంతరం అధ్యక్ష ,ఉపాధ్యక్షులుగా ఇరువురిని ఎన్నుకున్నామని, ఇతర కార్యవర్గమును త్వరలో ఎన్నుకుంటామని తెలిపారు. నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పట్టణంలో స్వర్ణకారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, వారి అభివృద్ధికి జీవన అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. నూతన కార్యవర్గం మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రౌఫ్, శశాంక్ మోకా మురళి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం

విశాలాంధ్ర-ధర్మవరం: మానవ శరీరంలోని ప్రతి అవయం పట్ల ప్రజలందరూ ప్రత్యేక శ్రద్ధ కనపరచడం ఎంతో అవసరమని శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ ఎన్జీకే ప్రసాద్, వైద్యులు అనిల్, ప్రమోద తెలిపారు. ఆదివారం పట్టణంలోని మాధవ నగర్‌లో గల సత్యసాయి భజన మందిరంలో ఏసియన్ వాస్క్యులర్ హాస్పిటల్- హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత రక్తనాళాల వైద్య శిబిరమును నిర్వహించారు. ఉబ్బి మెలికలు తిరిగిన నరాలు, సాలెపురుగు (స్పైడర్) లాంటి నరాలు, కాలు లేదా పాదములో వాపు, సిరపుండ్లు, కాలల్లో రక్త సరఫరా లేకపోవడం, తలకు రక్త సరఫరా లేకపోవడం, నొప్పి రావడం, రక్త నాళాలు కనిపించడం, నయం కానీ పుండు వంటి వ్యాధి లక్షణాలు ఉన్న వారందరికీ కూడా వైద్యులచే ఉచిత వైద్య చికిత్సలను అందించడం జరిగిందని తెలిపారు. ఉచిత రక్తనాళాల సర్జన్ కన్సోలేషన్, రూ.4,500 విలువైన వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. 200 మంది రోగులు పాల్గొనగా లేజర్ సర్జరీ కింద 65 మందిని ఎంపిక చేసి ఈనెల ఏడవ తేదీన హైదరాబాదుకు ఉచిత రవాణా ఖర్చుతో తీసుకుని వెళ్లి, తిరిగి ధర్మవరానికి చేరుస్తామన్నారు. మా ఆసుపత్రి ద్వారా ఈ.హెచ్.ఎస్, ఆరోగ్యశ్రీ, ప్రధానమంత్రి నడక్ యోజన ప్రభుత్వ పథకాలకు ఉచితంగా వైద్య చికిత్సలు, ఆపరేషన్లు కూడా నిర్వహిస్తామని తెలిపారు. సత్యసాయి సేవ సమితి సేవాకర్తలు చంద్రశేఖర్ రామాంజనేయులు రామకృష్ణ సురేషు మల్లికా ర్జున, పరంధామ, శ్రీనివాసులు, పద్మావతి, వెంకటేష్, వాస్కులర్ హైదరాబాద్ ఆసుపత్రి జోనల్ ఇంచార్జ్ సురేంద్ర, నారాయణ స్వామి పాల్గొన్నారు.

ఏపీ రాష్ట్ర ఫ్లోర్ బాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఇండియన్ ఫ్లోర్ బాల్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ఫ్లోర్ బాల్ అసోసియేషన్ యానువల్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు.ఆదివారం పుట్టపర్తి పట్టణంలోని సాయి మా రిసార్ట్ కన్వెన్షన్ హాల్‌లో ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా ఇండియన్ ఫ్లోర్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ రవీంద్ర చౌథ హాజరయ్యారు. వారి ఆధ్వర్యంలో వివిధ జిల్లాల సెక్రటరీలు ఈ సభకు హాజరై ఆంధ్రప్రదేశ్ ఫ్లోర్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ కె.జే.జోసెఫ్‌ను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా శ్రీసత్యసాయి జిల్లా ఫ్లోర్‌బాల్ అసోసియేషన్ సెక్రెటరీగా పూల ప్రసాద్ ను ఎన్నుకున్నారు. తరువాత అన్ని జిల్లా సెక్రెటరీలతో కే.జే.జోసెఫ్ సమావేశమై మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఫ్లోర్ బాల్ గేమ్ ను ఏ విధంగా అభివృద్ధి పరచాలి అనే విషయాన్ని చర్చించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియన్ కన్వీనర్ ఫ్రీజో జాన్, అనంతపురం జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ సుగుణమ్మ, 26 జిల్లాల సెక్రటరీలు, సీనియర్ క్రీడాకారులు. పిడిలు, పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తెగిపడి ఇద్దరు మహిళలకు గాయాలు

విశాలాంధ్ర-ముదిగుబ్బ : స్థానిక దొరిగల్లు రోడ్డులో ఆదివారం 11 కేవీ విద్యుత్ లైన్ తెగిపడిన సంఘటనలో ఇద్దరు మహిళలు గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదంలో తులసమ్మ (60) అనే మహిళ తీవ్రగాయాలతో ఆసుపత్రి పాలవుగా లక్ష్మీనారాయణమ్మ(50) స్వల్పకాయలతో బయటపడ్డారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో దొరిగల్లు రోడ్డులో వైన్‌షాప్ ఎదుట ఉన్న 11కెవి లైన్ పై అనుకోకుండా కోతులు ఎగరడంతో విద్యుత్ వైర్లు ఒకదానికి ఒకటి తగిగి భారీ శబ్దంతో మంటలు రేగి పట్టణంలో మూడు చోట్ల ఎక్కడికక్కడే వైర్లు తెగిపడ్డాయి. వైన్ షాప్ దగ్గర నుంచి నుంచి పంచాయతీ కార్యాలయం మీదుగా విద్యుత్ కార్యాలయం వరకు ఈ వైర్లు ఎక్కడికక్కడే కాలిపోయి రోడ్లపై పడ్డాయి. ఈ ఘటనలో పంచాయతీ కార్యాలయం ఎదుట బజానీలు వ్యాపారం చేసుకుంటున్న గుడ్డంపల్లి తండా గ్రామానికి చెందిన తులసమ్మతో పాటు అక్కడే చెక్కిలాల వ్యాపారం చేసుకుంటున్న కట్ట కిందపల్లి గ్రామానికి చెందిన సాకే లక్ష్మీ నారాయణమ్మలపై కరెంటు వైర్లు పడడంతో వారు విద్యుదాఘాతం తగిలి గాయాల పాలయ్యారు. యు. పి.ఎస్ సీఐ యతేంద్రుడు తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి వచ్చి గాయాలపాలైన వారిని ఆసుపత్రికి తరలించారు. అనంతరం సీఐ యతీంద్రుడు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి విద్యుత్ సరఫరా నిలిపివేయించి, భవిష్య త్తులో ఇలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

మహిళలను పరామర్శించిన టీడీపీ నాయకుడు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలంలో పంచాయత్ ఆఫీస్ ఎదుట తోపుడు బండిమీద జామకాయలు విక్రయిస్తున్న తులశమ్మ, లక్ష్మీనారాయణమ్మలపై ఆకస్మికంగా 11 కేవీ విద్యుత్ లైన్‌వైర్లు తెగి మీద పడటంతో గాయాలపాలయ్యారు. ఈ క్రమంలో బాధితులను హాస్పిటల్‌కు వెళ్లి పరామర్శించిన తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్, టీడీపీ నాయకుడు చరణ్ కుమార్, తుమ్మల మనోహర్ హాస్పటల్ సిబ్బందితో వారి పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రాణాపాయం ఏమీలేదని హాస్పిటల్ హాస్పిటల్ సిబ్బంది తెలియజేశారు. అలాగే ఒక మహిళను మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు..

పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యం...

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే యువర్స్ ఫౌండేషన్ సంస్థ ముఖ్య లక్ష్యమని అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి ఆర్.జయరాం, కోశాధికారి బండి నాగేంద్ర, క్యాంపు చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణములో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉచిత కంటి వైద్య శిబిరాన్ని యువర్ ఫౌండేషన్ వారి సహకారంతో నేత్రాలయ ఐ క్లినిక్ సహకారంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, పుష్పగిరి కంటి ఆసుపత్రి కడప వారిచే నిర్వహించబడిందని తెలిపారు. అనంతరం 70 మంది కంటి రోగులు రాగా, వారందరికీ ఆప్తాలమిక్ అసిస్టెంట్ నాగరాజా ఆచారి వైద్య చికిత్సలు అందించిన తర్వాత 50 మంది ఆపరేషనుకు ఎంపిక చేశారు. వీరందరినీ ఇదే రోజున కడప పుష్పగిరి కంటి ఆసుపత్రికి ప్రత్యేకమైన బస్సు ద్వారా పంపారని తెలిపారు. బస్సు చార్జీలు, ఆపరేషన్ చార్జీలు పూర్తి ఉచితమని తెలిపారు. శిబిరంలో కంటి శుక్లాలు గలవారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ లేదా ఈహెచ్ఎస్ నిబంధనల ప్రకారం ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు. కంటి శుక్లములకు ఆధునిక ఆపరేషన్తో పాటు, మెల్ల కన్ను, రెటీనా, కార్నియా, గ్లూకోమా (నీటికాసులు), కొయ్య కండ (టెరిజిఎం), చిన్నపిల్లల కంటి, ఆపరేషన్లు నిర్వహించామన్నారు. కంటి నరముల చికిత్స, కాంటాక్ట్ లెన్స్ ను కూడా అమర్చడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో చాంద్ బాషా, గర్రె రమేష్, వైకే. శ్రీనివాసులు, రాధాకృష్ణ, మోహన్, సుంకు సుకుమార్, క్యాంపు చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, పోలా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మానవ సేవకు ప్రతిరూపం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ

విశాలాంధ్ర-ధర్మవరం : మానవ సేవకు ప్రతిరూపం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అని జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని కేశవ నగర్‌లో గల (శ్రీ వాసవి బాలికల జూనియర్ కళాశాల ఎదురుగా) మెహర్ వైట్ హౌస్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, యువర్స్ ఫౌండేషన్ సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్, కార్యదర్శి విశ్వనాథ్ మాట్లాడుతూ శిబిరానికి నరాల సంబంధిత శాస్త్ర చికిత్స నిపుణులు-హైదరాబాద్ డాక్టర్ రవి ప్రకాష్, గుండె వ్యాధుల వైద్య నిపుణులు సుభాష్ చంద్రబోస్ శిబిర రోగులకు తగిన వైద్య చికిత్సలు అందించారు. ఈసీజీ, ఎకో2డీ వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. బీపీ, గుండె జబ్బులు సంబంధిత లక్షణాలు ఉన్నవారు, పక్షపాతం, మూర్ఛ, మెడ నొప్పి, నడుము నొప్పి, సయాటికా, చేతులు, పాదాల తిమ్మర్లు, నరాల బలహీనత, మూతి వంకర తదితర సంబంధిత లక్షణములు గల వారికి కూడా వైద్య పరీక్షలను నిర్వహించి, తగిన సూచనలు ఇచ్చారు. 60 మంది రోగులు పాల్గొనగా వారందరికీ డాక్టర్లు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. తొలుత రోగులకు అల్పాహారాన్ని కూడా పంపిణీ చేశామన్నారు. ముఖ్యఅతిథి గుద్దిటి సోమదాసు, డాక్టర్లైన రవి ప్రకాష్, సుభాష్ చంద్రబోస్ లను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర కార్యదర్శి జయరాం కోశాధికారి బండి నాగేంద్ర, రెడ్‌క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

తెలంగాణలో తరహా అమ్మవారికి బోనాలు

విశాలాంధ్ర-సోమందేపల్లి: తొగటవీర క్షత్రియుల ఆరాధ్యదైవం, గ్రామదేవతగా వెలుగొందుతున్న శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఆదివారం వేలాదిమంది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ రీతిలో అమ్మవారికి బోనాలు నిర్వహించడంతో మహిళలు, భక్తులు భారీగా తరలివచ్చారు. దేవాలయ సమితి అధ్యక్షులు డీసి ఈశ్వరయ్య దంపతులు, తొగాటవీర క్షత్రియ అధ్యక్షులు సిసి హరి, జ్యోతి కమిటీ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణాలో అత్యంత వైభవంగా నిర్వహించే బోనాలు పండుగ తరహాలో బోనాలుతో కమిటీ సభ్యులు ఉత్సవాలు నిర్వహించారు. తొగటవీరక్షత్రియుల అధ్యక్షులు సిసి హరి ఉచితంగా బోనాలుకు కుండలు పంపిణీ చేయడంతో మహిళలు భారీ ఎత్తున బోనాలుకు ప్రత్యేక అలంకరణ చేసుకొని వచ్చారు. పెద్దమ్మ గుడి వద్దనుండి బోనాలుతో అమ్మవారిని స్మరించుకొంటూ అమ్మవారి ఆలయం వద్దకు వచ్చారు. ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి, అమ్మవారికి బోనాలు సమర్పించి, దర్శించుకొన్నారు. ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ ను దేవాలయ కమిటీ అధ్యక్షులు డీసి ఈశ్వరయ్య దంపతులు, తొగటవీర క్షత్రియ అధ్యక్షులు సిసి హరి తదితరులు కట్ చేసి అమ్మవారికి తినిపించారు. పూజలకు ఎస్సై విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీ వెంకటరమణ, మాజీ ఎంపీపీ వెంకటేశులు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డీవి ఆంజనేయులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తదుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు, మహిళలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసి నారాయణ స్వామీ, డీసి మంజునాథ్, డీసి లోకేష్, గట్టా మహీంద్రా, రంగన గోపాల్, చింతా రామాంజినేయులు, నాగేంద్ర, పూజారి ఈశ్వరయ్య, ప్రసాద్, సోమశేఖర్, జ్యోతి సంఘం సభ్యులు బండారు ఆంజనేయులు, రంగన ప్రసాద్, దాసరి మారుతి, బండారు శ్రీనివాసులు, మామిళ్ల శ్రీనివాసులు, బీరే కేశవయ్య, కేతా రుశేశ్వర్, ఉక్సల అశ్వర్థ నారాయణ, మంచాల హనుమంతు, మామిళ్ల రామాంజినేయులు, మామిళ్ల పురుషోత్తం, దాసరి ప్రకాష్, దాసరి లోకేష్, కాచర్ల రాము, మాయకుంట్ల మంజు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ క్రీడల్లో సత్తాచాటిన క్రీడాకారుడికి ఘన స్వాగతం

ఊరేగింపు చేసిన పుట్టపర్తి బాలాజీ స్కూల్ సిబ్బంది

విశాలాంధ్ర-పుట్టపర్తి : అంతర్జాతీయ జంప్ రోప్ పోటీల్లో పాల్గొని స్వగ్రామానికి చేరుకున్న విద్యార్థికి పాఠశాల యాజమాన్యం ఘనస్వాగతం పలికింది. పుట్టపర్తి నియోజక వర్గంలోని నల్లమాడకు చెందిన మెహతాజ్, బాబాజాన్ దంపతుల కుమారుడు ఎస్.తాహీర్ స్థానిక పాత బాలాజీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. జూలై 22 నుంచి 28 వరకు జపాన్ దేశంలోని కవాస్కిలో జరిగిన అంతర్జాతీయ జంప్ రోప్ పోటీల్లో ఇండియా తరఫున పాల్గొని 11వ స్థానంలో నిలిచాడు. శనివారం నల్లమాడకు చేరుకున్న విద్యార్థి తాహీర్‌కు వైఎస్సార్ కూడలి వద్ద పాఠశాల డైరెక్టర్ పోలే వెంకటరెడ్డి, కరెస్పాండెంట్ స్వర్ణలత, జిల్లా జంప్ రోప్ అసోసియేషన్ కార్యదర్శి నరసింహ నాయక్, కోచ్ పఠాన్ హనీఫ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో కూడలి నుంచి మెయిన్ బజార్ మీదుగా పురవీధుల్లో ఊరేగించారు.

ధర్మవరంలో ముగిసిన చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో జూలై 31వ తేదీ నుండి ఆగస్టు 1వ తేదీ వరకు శ్రీ చౌడేశ్వరి దేవి 29వ జయంతి ఉత్సవ వేడుకలు ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. 31వ తేదీన అమ్మవారికి పూల అలంకరణ, ఆగస్టు 1వ తేదీన అమ్మవారికి గాజుల అలంకరణ, రెండవ తేదీన అమ్మవారికి కూరగాయల అలంకరణ, మూడవ తేదీన అమ్మవారికి నూతన పట్టు వస్త్రములు అలంకరణ, 4వ తేదీ ఆషాడ బహుళ అమావాస్య సందర్భంగా అమ్మవారికి పల్లకి సేవ బోనాల కార్యక్రమాలు నిర్వహిస్తూ వేపాకుతో అలంకరణ నిర్వహించడం జరిగింది అని కమిటీ వారు తెలిపారు. దాదాపు 100 మంది మహిళలు బోనాలను తలపైన పెట్టుకుని పట్టణ పురవీధులలో ఊరేగింపుగా వెళుతూ, తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దాసరి వెంకటేశులు (చిట్టి), బంధనాథం రమణ సిరివెన్నెల రాధాకృష్ణ, బండి నాగరాజ్, పెద్దకోట్ల విజయ్, పెద్దకోట్ల భాస్కర్, చందా జై చంద్ర, కాచర్ల నారాయణస్వామి, మామిళ్ల అశ్వత్థ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

10న యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టీచర్స్ టోర్నమెంట్..

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంగా యూటీఎఫ్ శ్రీ సత్యసాయి జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో స్వర్ణోత్సవ సంబరాలను జిల్లా స్థాయి టీచర్స్ గవర్నమెంట్లు ఈనెల 10వ తేదీ రెండవ శనివారం నుండి ధర్మవరం పట్టణంలో గల కాకతీయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు ఎస్.జయ చంద్రారెడ్డి జోన్ యూటీఎఫ్ నాయకులు జయ సింహ, హనుమంతరావు, రామకృష్ణ నాయక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ టోర్నమెంటుకు కన్వీనర్‌గా రామకృష్ణ నాయక్, శివకృష్ణ వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మండల పట్టణ జట్లు పాల్గొంటారని, కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే పాల్గొనే అర్హత ఉంటుందని తెలిపారు. చెస్ పోటీల్లో పాల్గొనేవారు మహిళలు పురుష ఉపాధ్యాయులు తమ సొంతతో హాజరు కావాలని తెలిపారు. అవకాశాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రైలు కింద పడి యువకుడు మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తారకరామాపురం కు చెందిన ఏం. మహేష్ (24) ఈనెల మూడవ తేదీ అర్ధరాత్రి సమయంలో రైలు కిందపడి మృతి చెందాడు. ధర్మవరం జీఆర్‌పి రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు.. మృతుడు జులాయిగా తిరుగుతూ, ఏ పని చేయకుండా తల్లి మీదే ఆధారపడి ఉండేవాడు. అంతేకాకుండా తాగుడుకు బానిసై, కుటుంబంలోని తల్లిని డబ్బు కోసం వేధించేవాడని, తల్లి మద్యం మానమని ఎన్నిసార్లు చెప్పినా కూడా, వినలేదని తెలిపారు. చివరకు వివాహం కూడా కాకపోవడం, సంపాదన లేకపోవడం, మద్యానికి బానిసకావడంతో క్షణికమైన ఆవేశంతో ఓ రైలు కిందపడి మృతి చెందాడు అని తెలిపారు. తల మొండెం వేరువేరుగా పడ్డాయి. చివరకు టూ వీలర్ కూడా అక్కడే ఉండడంతో, మరింత పరిశీలన చేయగా రైలు పట్టాలకు కూతవేటు దూరంలో మృతిడి సెల్లు కనబడడంతో, తద్వారా మృతుని వివరాలను తెలుసుకొని కుటుంబ సభ్యులకు పోలీసులు తెలిపారు. అనంతరం మృతదేహానికి పరీక్ష చేసిన అనంతరం, కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ధర్మవరం జీఆర్‌పి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 05, ఆగస్టు 2024

నేటి నుండి శ్రావణ మాసం ప్రారంభం

విశాలాంధ్ర-గుడిబండ: ఈ మాసంలో ప్రతి ఇల్లు ఆలయాన్ని తలపిస్తుంది. నెల రోజుల పాటు ఉదయం, సాయంత్రం భగవన్నామస్మరణతో మారు మోగుతాయి. శ్రావణంలో చేపట్టే ఎలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుందంటున్నారు పండితులు. అంత గొప్ప పవిత్రమాసం ప్రారంభమైంది. అంతేకాకుండా ఈ నెలలో ఎన్నో మంచి రోజులు, విశిష్ట పండుగలు రానున్నాయి.

సనాతన ధర్మంలో (హిందూ) చంద్రమానం ప్రకారం మనకున్న పన్నెండు మాసాల్లో ఐదవది ఎంతో పవిత్రత కలిగినటువంటింది శ్రావణమాసం. ఈనెలలో పౌర్ణమినాడు చంద్రుడు శ్రావణ నక్షత్రంలో సంచరించడం వలన ఈ మాసానికి శ్రావణమాసం అని పేరువచ్చింది. వర్ష రుతువు ప్రారంభమవుతుంది. త్రిమూర్తుల్లో స్థితికారుడు దుష్టశిక్షకుడు, శిష్ట రక్షకుడు అయిన మహావిష్ణువుకు ఆయన దేవేరి(భార్య) మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసంగా చెప్పుకుంటారు. వివిధ రకాల పూజలు, వ్రతాలు ఆచరించడం వల్ల విశేష ఫలితాలు ప్రసాదించే దివ్యమైన మాసంగా పెద్దలు చెబుతారు. మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రావణ నక్షత్రం కావడం , అటువంటి పేరుతో ఏర్పడిన శ్రావణమాసం మహావిష్ణువు పూజకు ఎంతో ఉత్కృష్టమైనది. ఈ మాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి.

శివారాధనకు ఎంతో విశిష్టత

శ్రావణమాసం దక్షిణాయనంలో వచ్చే విశిష్టమైన మాసాల్లో శ్రావణమాసం ఒకటి. ఈ మాసం శివ పూజకు విశిష్టమైనది. ముఖ్యంగా భగవదారాధనలో శివ , కేశవ భేదం లేకుండా పూజించడానికి విశేషమైనది. ఈ నెలలో చేసే ఏ చిన్న దైవకార్యమైనా కొన్ని వేల రెట్లు శుభ ఫలితాన్నిస్తుందని ప్రతీతి. సోమవారాలు పగలంతా ఉపవాసం ఉండి రాత్రి వేళలో స్వామివారికి రుద్రాభిషేకాలు , బిల్వార్చనలు చేస్తే పాపాలు కడతేరుతాయని శాస్త్ర వచనం. సోమవారాల్లో శివుడి ప్రీత్యార్థం ఈ వ్రతాన్ని (ఉపవాసదీక్షను) చేయాలి. ఈ వ్రతంలో ఉపవాసం ఉండగలిగినవారు పూర్తిగా, అలా సాధ్యంకానీ పక్షంలో రాత్రి పూజ ముగిసిన అనంతరం ఆహారాన్ని భుజించవచ్చు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల అనేక శుభ ఫలితాలు కలుగుతాయి. వీటికి తోడు శ్రావణ శుక్ల పక్షంలో గల పదిహేను రోజులు ఎంతో విశేషమైన రోజులనీ ఒక్కోరోజు ఒక్కో దేవుడికి పూజలు చేయాలని వేద శాస్త్రలు చెబుతున్నాయి. ఈ మాసంలో భక్తితో ఆచరించే ప్రతి పూజకు తగిన ప్రతిఫలం ఉంటుందంటున్నారు పండితులు.

మంగళ గౌరీ వ్రతం

శ్రావణ మాసంలో అన్ని మంగళవారల్లో చేసే వ్రతమే..మంగళగౌరీ వ్రతం. దీన్ని శ్రావణ మంగళవార వ్రతం అనీ, మంగళగౌరీ నోము అని వివిధ రకాలుగా పిలుస్తుంటారు. ఈ వ్రతాన్ని గురించి నారధుడు సావిత్రికి, శ్రీకృష్ణుడు ద్రౌపదికి తెలిపినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ వ్రతాన్ని కొత్తగా పెళ్లి అయిన వారు ఆచరించాలి. వివాహమైన తర్వాత వచ్చే శ్రావణంలో ఈ వ్రతాన్ని చేయడం ప్రారంభించాలి. శ్రావణమాసంలో వచ్చే అన్ని మంగళవారాల్లో ఈ వ్రతం క్రమం తప్పకుండా చేయాలి. ఐదు సంవత్సరాల పాటు మంగళగౌరీ వ్రతాన్ని ఆచరించి ఉద్యాపన చేయాలి. దీంతో వారు నిండు సుమంగళిగా ఉండడమే కాకుండా వారి కుటుంబంలో సుఖశాంతులు, అష్ట ఐశ్వర్యాలు ఉంటాయి.

వరలక్ష్మీ వ్రతం

శ్రావణమాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం ఈ వ్రతం చేయాలి. ఒకవేళ అప్పుడు వీలుకాకుంటే శ్రావణ మాసంలో మరొక శుక్రవారమైనా ఈ వ్రతం ఆచరించవచ్చు. పూజ మండపంలో నిండు కలశాన్ని ఏర్పాటు చేసుకుని దానికి వరలక్ష్మీ దేవి ముఖప్రతిమను అలంకరించి పూజ చేయాలి. తర్వాత తొమ్మిది ముడులతో తోరణాన్ని తయారుచేసి పూజ చేసిన అనంతరం ఈ శ్లోకాని పఠించాలి.

శ్రవణ మాసంలోని విశిష్టతలు

శుక్ల ద్వాదశి, దామోదర ద్వాదశి అని ఈ మాసంలో రెండు శుభ దినాలున్నాయి. శుక్ల పక్ష ఏకాదశి నాడు ఉపవాసం ఉండి మహావిష్ణువును పూజించినట్లయితే మోక్షం లభిస్తుంది.

శుక్ల పక్ష పౌర్ణమి

శ్రావణపౌర్ణమి, రాఖీ పౌర్ణమిగా జరుపుకునే ఈ రోజు సోదర, సోదరీ సంబంధానికి సూచికగా రక్షబంధనం జరుపుకుంటున్నాం. అంతే కాకుండా ఆదివారం నూతన యజ్ఞోపవిత్రధారణ, వేదభ్యాసాన్ని ప్రారంభం చేస్తారు. కృష్ణపాడ్యమి, హయగ్రీవ జయంతి, కృష్ణపక్ష విదియ, రాఘవేంద్ర స్వామి ఆరాధన వంటి ముఖ్య రోజులు వచ్చేవి శ్రావణమాసంలోనే. కృష్ణాష్టమి, పొలాల అమావాస్య, గోవులను పూజించడం వంటివి సైతం ఈ నెలలో రావడం ప్రత్యేకత. ఎన్నో విశిష్టతలను సొంతం చేసుకున్న ఈ నెలలో చేయాల్సిన విధులు, పూజలు, వ్రతాలు, నియమాలు, తూచ తప్పకుండా ఆచరిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయి.

షాపుల్లో కల్తీరకం మందులు.. తూతూ మంత్రంగా జిల్లా అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర-కదిరి: తాలూకా పరిధిలో రోజురోజుకు ఔషద ప్రమాణాలు దిగజారుతున్నాయని పలువురు విమర్శిస్తున్నా రు. మెడికల్ షాప్ యజమానులు కల్తీ రకం మందులు అమ్ముతున్నా..ప్రజలప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా ఔ షద తనిఖీ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు లేకపోలేదు.నేటి ప్రపంచంలో రోగాలు పిలిస్తే పలుకుతున్నాయి. ఆధునిక ప్రపంచంలో కాలనుగుణంగా బలమైన ఆహారం లేకపోవ డం అన్నీకల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులతో తయారవుతున్న ఆహార పదార్థాలను తీసుకుంటున్న నేటి యువతరం నానా జబ్బులతో పోరాటం చెయ్యవలసిన పరిస్థితి. జబ్బు వచ్చిం దని వైద్యుని వద్దకు వెళ్లిన రోగికి జబ్బు నయం అయితే అది వారి అదృష్టం లేకపోతేవారి దురదృష్టమన్న రీతిలో నేడు వైద్య రంగం నడుస్తుందని కొందరుమేధావులు అంటున్నారు.

ఇవి పాటించడం లేదు

మెడికల్ షాప్ యజమానులు ఖచ్చితంగా డ్రగ్స్ అధికారులు సూచించిన నిబంధనలుపాటించడం లేదు. వైద్యుడు సూచించినచీటి లేకుండా ఔషదాలను అమ్మకూడదు.ముఖ్యంగా హై ఫవర్, టీబీ, మత్తు మాత్రలను వైద్యుడి సూచన మేరకు ఇవ్వాలి.కానీ పట్టణంలో మాత్రం ఇలా ఉండదు ఎవరొచ్చినా ఇస్తాం సొమ్ముచేసుకునే ధోరణిలో వ్యాపారాలున్నాయి.

ఔషదాలపై అవగాహన లేకున్నా అమ్ముతున్నారు : పట్టణంలో చాలా మంది మెడికల్ షాప్‌ల్లో ఫార్మసిస్ట్ లేకుండా ఔషధాలపై అవగాహన, అర్హత లేకున్నావారు పలు మెడికల్ దుకాణాల్లో మందులు అమ్ముతున్నారు.

దోసుల మీద దోసులు పెంచుతున్నారు

గ్రామీణపట్టణ ప్రజలు కొద్దిపాటి జ్వరం తలనొప్పి ఇతర నొప్పులంటూ మందులషాపు వద్దకు వెళితే కొందరు రోగాన్ని తగ్గించేందుకు యాంటీ బయోటిక్ మందులు డోసు మీద డోసు పెంచి తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా మలుచు కొంటున్నారనే విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. మందుల షాపు వారు ఇచ్చినవి మింగడం వలన వారికి తెలియకుండానే ఆరోగ్యాన్ని పాడు చేసుకొంటున్నారు.

ఐదేళ్లుగా ఇన్‌చార్జ్ డ్రగ్ ఇన్‌స్పెక్టరే దిక్కు...? : ఐదు సంవత్సరాల నుండి తాలూకాలో ఔషధ తనిఖీ అధికారి లేదు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఇంచార్జ్ డ్రగ్ ఇన్స్పెక్టర్‌గా రమేష్‌రెడ్డి పని చేస్తున్నారు. ప్రస్తుతం ఈయన ఉమ్మడి అనంతపురం జిల్లా జోనల్-2అధికారిగా పని చేస్తూ తాలూకా ఇంచార్జ్‌గా పని చేస్తున్నారు.ఇకనైనా రెగ్యులర్ ఔషధ తనిఖీ అధికారిని నియమించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటా-రమేష్ రెడ్డి ఇంచార్జ్ డ్ర్ ఇన్స్పెక్టర్ కదిరి

మెడికల్ షాప్ యజమానుల వలన గ్రామీణ పట్టణ ప్రజలకు ఇబ్బందులు ఎదురైన సందర్భం లో తనకు ఫిర్యాదు చేయగానే తప్పకుండ శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

దాసేగౌడనపల్లిలో బియ్యం పంపిణీ ప్రారంభం

విశాలాంధ్ర-అగళి: మండల పరిధిలోని కోడిపల్లి పంచాయతీ దాసేగౌడనపల్లిలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మడకశిర ఎమ్మెల్యే రాజుల ఆదేశాల మేరకు రేషన్ షాప్‌లో రేషన్ కార్డుదారులకు నూతన డీలర్ ఆధ్వర్యంలో సర్పంచ్ నరసింహమూర్తి, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్ బియ్యం పంపిణీ చేశారు. చౌక ధాన్యపు డిపోలో ప్రత్యేక పూజలు నిర్వహించి బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శివరామిరెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: చౌడేశ్వరి జయంతి సందర్భంగా ఆదివారం ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి ఉరవకొండలో ఉరగాద్రి చౌడేశ్వరిదేవి ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈసందర్భంగా ఆలయ చైర్మన్ శరత్‌బాబు ఎమ్మెల్సీని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ రమణ యాదవ్,సర్పంచులు రేణు మాకులపల్లి రామాంజనేయులు, తిరుపాల్ యాదవ్, వంశీకృష్ణ,వైసిపి పార్టీ సీనియర్ నాయకులు తిప్పారెడ్డి,అభిమానులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీచౌడేశ్వరిదేవిని దర్శించుకున్న గోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-యాడికి : స్థానిక మండల కేంద్రంలోని సంత మార్కెట్ లో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని, చౌడేశ్వరి దేవి జయంతి సందర్భంగా ఆదివారం క్లాస్ వన్ కాంట్రాక్టర్, మండల టీడీపీ సీనియర్ నాయకులు చవ్వ గోపాల్ రెడ్డి దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట గండికోట లక్ష్మణ్, విజన్ స్కూల్ విశ్వం,నారాయణ స్వామి,కోడూరు నీలకంఠారెడ్డి రాజబాబు,శివ,తిరు,కార్తీక్, మల్లికార్జున,రఫీ, దాసరిపాండు,నీలూరు లక్ష్మయ్య, రామకృష్ణ, శ్రీను,పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుదాం..!

విశాలాంధ్ర-అగళి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగే మండల సర్వ సభ్య సమావేశ కార్యక్రమాన్ని హాజరవుతున్నా ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ కు మండలం నుంచి పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలుకుదామని జడ్పీటీసీ ఉమేష్, మండల పార్టీ కన్వీనర్ కుమార్ స్వామి, మాజీ సింగల్‌విండో అధ్యక్షులు ఇరిగేపల్లి శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు అగళికి, మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజు, మడకశిర టీడీపీ ఇంచార్జ్ మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి చేరుకొని బస్ స్టాండ్ కూడలి లోని ఎన్టీఆర్ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులు అర్పించిన అనంతరం అక్కడి నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సమావేశంలో పాల్గొంటారని, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ ర్యాలీ లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పీటీసీ ఉమేష్, మండల టీడీపీ అధ్యక్షులు కుమారస్వామి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఇరిగేపల్లి శ్రీనివాస్ కోరారు. అదేవిదంగా తోణసనపల్లి గ్రామంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభిస్తారని తెలిపారు.

6 నుంచి ఉండబండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలో వెలిసిన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 6 వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నట్లు ఆలయ ఈవో రమేష్‌బాబు తెలిపారు. ఆది వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 6న మంగళవారం సాయంత్రం గజవాహనం 7న శేష వాహనం, 8న మయూరి వాహన సేవ, 9న నంది వాహన సేవ, 10న శనివారం సాయంత్రం ఐదు గంటలకు మహా రథోత్సవం 11వ తేదీ లంక దహనం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రత్యేక అలంకరణలోచౌడేశ్వరి దేవికి పూజలు

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని బస్టాండ్ లో వెలసిన చౌడేశ్వరి దేవి జన్మదినం సందర్భంగాఅమావాస్య ఆదివారం సందర్భంగా చౌడేశ్వరి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఉదయం నుండి విశేష పూజలు నిర్వహించారు,చౌడేశ్వరిదేవి జన్మది నాన్ని పురస్కరించుకొని అమ్మవారి ఆలయంలో అభిషేకాలు అర్చనలు కుంకుమార్చన మహా మంగళహారతులు నిర్వహించారు, అనంతరం తీర్థ ప్రసాదాలు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు, ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు విరివిగా పాల్గొన్నారు

వృధా మరుగుదొడ్లను సద్వినియోగంలోకి తెండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని నందలపాడు ఆంజనేయ మాన్యం బైపాస్‌లోని నందలపాడు నీటి పంపింగ్ కేంద్రం ఎదురుగా ఉన్న ఉపయోగంలో లేని వృధాగా ఉన్న మరుగుదొడ్డిని, కస్తూరి కస్తూరిబా స్కూల్ ఎదురుగా ఉన్న మరుగుదొడ్డిని సద్వినియోగంలోకి తేవాలని ఆ ప్రాంతంలోని పలువురు ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఆ ప్రాంతంలోని పేద ప్రజలు మల విసర్జనకు బహిర్భూమికి వెళ్ళకుండా మున్సిపాలిటీ ద్వారా మున్సిపాలిటీ మరుగుదొడ్లు ఆ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. కానీ వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఈ మరుగుదొడ్ల నిర్వహణ మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదు. దీంతో ఆ ప్రాంతంలోని పేద ప్రజలు మలవిసర్జనకు బహిర్భూమికి వెళ్లే పరిస్థితి ఏర్పడింది. కానీ మరలా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ ప్రాంతంలోని ప్రజలు మున్సిపాలిటీ అధికారులు మరుగుదొడ్లు సద్వినియోగంలోనికి తెస్తారేమోనని ఎదురుచూస్తున్నారు. కానీ మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది మాత్రం ఏమి పట్టించుకోదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైన మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి వృధాగా ఉన్న మరుగుదొడ్లను సద్వినియోగంలోకి తేవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

ఐఎస్‌వో గుర్తింపు కోసం ముస్తాబవుతున్న ఐసీడీఎస్

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురంలోని ఐసీడీఎస్ జిల్లా కార్యాలయం ఐఎస్.ఓ ప్రమాణాలకు అనుగుణంగా ముస్తాబవుతోంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ పీడీ డా.బీఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో కార్యాలయాన్ని సమూలంగా మార్చేస్తున్నారు. పీడీ కార్యాలయంలో ఐసీడీఎస్ రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అనుబంధ ఐసీపీఎస్, చైల్డ్ లైన్, గృహ హింస నిరోధక (డీవీ సెల్) విభాగాలు ఉన్నాయి. అయితే అవన్నీ ఐఎస్‌వో ప్రమాణాలకు అనుగుణంగా మార్పులు, చేర్పుల ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఐసీడీఎస్ జిల్లా కార్యాలయాన్ని హైదరాబాద్ నుంచి ఆదివారం ప్రత్యేక బృందం సందర్శించింది. గ్లోబల్ మేనేజ్మెంట్ సర్టిఫికేషన్ సర్వీసెస్ సంస్థకు చెందిన లీడ్ ఆడిటర్, కె.ఎస్.ఎన్. ప్రసాద్, కో-ఆడిటర్ సింగయ్య బృందం ఐసీడీఎస్ కార్యాలయాన్ని సందర్శించింది. అన్ని విభాగాలను పరిశీలించి ఐ.ఎస్.ఓ ప్రమాణాలకు అనుగుణంగా ఎలా ఉండాలో వివరించి ఐసీడీఎస్ పీడీ డాక్టర్ బీఎన్ శ్రీదేవికి సలహా, సూచనలు ఇచ్చారు. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని, మరోసారి పరిశీలనకు వస్తామని పేర్కొన్నారు. నోడల్ అధికారి వనజాక్షి, సీనియర్ అసిస్టెంట్లు ధనలక్ష్మి, బాబా నూరుద్దీన్, డీసీపీఓ మంజునాథ, కౌన్సెలర్ వెంకటకుమార్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ కృష్ణమాచారి, డీవీసీ విభాగం సోషల్ కౌన్సెలర్ ఉమాదేవి, లీగల్ కౌన్సెలర్ నర్మద, శిశుగృహ మేనేజర్ దీప్తి, సఖి-వన్‌స్టాప్ సెంటర్ మేనేజర్ శాంతామణి, డీఈఓ గీత, సఖి ఉద్యోగులు మంజుల, శ్రీకళ, కిరణ్, హోంగార్డ్ మల్లికార్జున, అటెండర్ బాషా, పీడీ డ్రైవర్ జగన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం తీర్పును స్వాగతిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నగర పంచాయతీ నందు ఆదివారం సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ అంబేద్కర్ విగ్రహానికి బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఎస్సీ కులాలలో ఉన్న మాదిగ సోదరులు తమ హక్కుల కోసం రిజర్వేషన్ లో ఉన్న వాటా కోసం ఎస్సీలను ఏబిసిడి లాగా వర్గీకరణ చేయాలని, గత 30 సంవత్సరాల నుంచి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థను ఏర్పాటు చేసి ఎన్నో పోరాటాలు చేసి పోరాటాలకు ముఖ్య భూమిక పోషిస్తున్నటువంటి మంద కృష్ణ మాదిగ ఈ విషయమై పోరాటాలు చేసి రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడి ఎస్సీ వర్గీకరణ చేయాలని, పట్టుబట్టి అది కోర్టు కేసుల వరకు వెళ్లి ఇటీవల సుప్రీంకోర్టు ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం మాదిగలకు న్యాయం జరగాలని ఉద్దేశంతో ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరగాలని ఉద్దేశంతో వెనుకబడిన జాతులకు రిజర్వేషన్ ఫలాలు దక్కాలని ఉద్దేశంతో సుప్రీంకోర్టు ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ఏబిసిడిలుగా చేయడం సబబేనని తీర్పు చెప్పడం సంతోషకరమని బహుజన చైతన్య వేదిక అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ పాలాభిషేకం అనంతరం ఆయన తన అభిప్రాయాన్ని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి సమస్యను తీరిపోవడంతో మాదిగ సోదరులకు ఆనందదాయకమైన విషయం అని తెలిసి రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించిన మహానుభావునికి పాలాభిషేకం చేయడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ విషయంలో రాజు లేకుండా సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం సంతోషదాయకమని, మాదిగ బిడ్డల కోసం కృషిచేసిన మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలుపుతూ వారు తమ యొక్క సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమం లో బాబూప్రసాద్, బి రామాంజినప్ప, రవికుమార్, రంగేపల్లి నాగరాజు, ఈశ్వర్, నరసింలు, రామాంజినప్ప, లోకేష్ హనుమంతు, మడకశిర రామాంజి తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ల మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ

విశాలాంధ్ర-ఓబుల దేవర చెరువు: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు 30 ఏళ్లగా పోరాటం చేస్తున్నారని వారి చిరకాల స్వప్నాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ సాకారం చేశారని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు వెల్లడించారు. ఎమ్మార్పీఎస్, మహాజన జర్నలిస్ట్ ఫోరం, ఎం ఈ ఎఫ్, ఎంవిఎఫ్ ఉద్యోగ సంఘాలు ఆదివారం మండల కేంద్రంలోని కొండకమర్ల సర్కిల్ నుంచి బిఎస్ఎన్ఎల్ టవర్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లక్ష్మన్న, నాగల భావన్న మహాజన జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఎల్లంరాజు కత్తి ఆనంద్ లు మాట్లాడుతూ మాదిగలు చిరకాల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ అని మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధ్యమైందని మాదిగలు విద్యా ఉద్యోగ రంగాలలో అగ్రభాగాన నిలవడానికి ఎస్సీ వర్గీకరణ ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. అంతకుమునుపు వైఎస్ఆర్ సర్కిల్ నుండి బిఎస్ఎన్ఎల్ టవర్ వరకు డప్పు వాయిద్యాల మధ్య కోలాహలంతో టపాసులు పేలుస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మిఠాయిలు పంచుకున్నారు.

6 న షాపింగ్ కాంప్లెక్స్ వేలంపాట

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని మందలపల్లి గ్రామపంచాయతీలో 6 షాపింగ్ కాంప్లెక్స్ రూములు మంగళవారం ఈనెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు సర్పంచ్ అశ్వత్, ఈఓఆర్డి నాగరాజు నాయక్, పంచాయతీ కార్యదర్శి అమరేశ్ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆదివారం వారు ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఈ వేలం లో పాల్గొనే వ్యక్తులు రూ.30 వేలు ధరావంత చెల్లించి వేలంలో పాల్గొచ్చని, అలాగే గ్రామపంచాయతీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని, పంచాయతీ నియమ నిబంధన ప్రకారం నిర్వహించునని, వేలం దక్కించుకున్న వారు అదే రోజు మొత్తం డబ్బులు మొత్తం చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి అమరేష్ తెలిపారు.

రోడ్డుకు అడ్డంగా ఫ్లెక్సీ బోర్డు...

ప్రమాద భయభ్రాంతితో వాహనదారులు

విశాలాంధ్ర- తాడిపత్రి: సాధారణంగా ఏ రోడ్డు కూడలిలోనైన రోడ్డుకు అడ్డంగా ఎలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరు. కానీ పట్టణంలోని అశోక్ పిల్లర్ వద్ద ఒక ప్రైవేట్ షాపు యజమాని రోడ్డుకు అడ్డంగా ఫ్లెక్సీ బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో అనంతపురం వైపు నుండి వచ్చే వాహనదారులకు గుత్తి, చుక్కలూరు రోడ్డు నుండి వచ్చే వాహనాలు కనపడక ఎప్పుడు ఏమి ప్రమాదం జరుగుతుందో నని వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీన్ని అరికట్టవలసిన మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది నిత్యం ఆ రోడ్డుపై వెళ్తున్నారే కానీ అక్కడ ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన ప్రైవేట్ యజమాని పై చర్యలు తీసుకోకుండా మినిక్కుండిపోయారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, సచివాల సిబ్బంది రోడ్డు అడ్డంగా ఉన్న ఫ్లెక్సీలు తొలగించి, ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన యజమానిపై చర్యలు తీసుకొని, ఎవరైనా కానీ ఆ ప్రాంతంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

ముస్లిమ్స్ సహోదరుల నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-కనేకల్ : కనేకల్ మండలం కేంద్రంలోని పట్టణం నందు ఆదివారం ఈద్గా మైదానం నందు కనేకల్ ముస్లింస్ సోదరులంతా ముస్లిమ్స్ కమిటీ నిర్మించుకోవడం జరిగింది ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం ముస్లిమ్స్ ఎటువంటి సమస్యలు ఉన్న ఆ సమస్యల పట్ల పోరాట కు పేద ప్రజల కోసం ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం.? అందులో భాగమైన పాలసీనపై గాజా పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ అమెరికా దేశం పెద్దన్న పాత్ర వహిస్తున్న ఆ దేశం ఇజ్రాయిల్ కు సపోర్ట్ చేయడం ఇది చాలా బాధాకరం కాబట్టి పాలసీనకు ప్రత్యేకదేశం ప్రకటించాలని ఇండియా ప్రజలంతా పాలసీనపై మద్దత గా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్ మాట్లాడుతూ పాలసీనకు గాజాకు భారతీయులంతా మద్దతుగా ఉండాలని తెలియజేస్తున్నారు? ఈ కార్యక్రమానికి పాల్గొన్నవారు మండలం ముస్లిమ్స్ లు సహోదరులు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006 వ సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవం సందర్భంగా అందరూ కలిసి కేక్‌కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తామంతా కలిసి చదువుకున్న పాఠశాలలో చదివిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో స్టూడియో ఉమేష్,శ్రీలేఖ, నటరాజ్, అంబికా, అంజమ్మ,పవన్,రవీంద్ర,చిక్కణ్ణ, బుడెన్ తదితర స్నేహితులు పాల్గొన్నారు.

అమ్మవార్ల ఆలయాలలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని అమ్మవార్ల ఆలయాలలో ఆదివారం వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ఉప సర్పంచ్ చంద్రమోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంత మార్కెట్లోని శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి సందర్భంగా శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు, పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొంబాయి బ్రదర్ వెంకట నాయుడు అవుకు నాగరాజు, కోట చౌదరి, బాలిరెడ్డి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.